క్లుప్తంగా

వేలం వాయిదా

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీలో వారసంత, రోజువారి సంత నిర్వహణకు శనివారం ఏర్పాటు చేసిన వేలం వ్యాపారస్తులకు రాకపోవడంతో వాయిదా వేసినట్లు డీఎల్పీవో భిక్షపతిగౌడ్ తెలిపారు. త్వరలో వేలం నిర్వహిస్తామని పేర్కొన్నారు. గిరిజనులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, సర్పంచ్ కోరెంగా గాంధారి, ఈవో సంజీవ్‌రావ్, ప్రజలు పాల్గొన్నారు.

డ్రెయినేజీలపైనే దుకాణాలు



డ్రెయినేజీపై ఉన్న దుకాణం

నేరడిగొండ: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలాలను పలువురు ఆక్రమిస్తున్నారు. మండల కేంద్రం నుంచి వడూర్ వెళ్లే రహదారికి ఇరువైపులా ఉన్న డ్రెయినేజీలపై దుకాణాలు ఏర్పాటు చేశారు. అయినా పాలకవర్గం సభ్యులు పట్టించుకోవడం లేదు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి



ఎంపీవోకు ఫిర్యాదు చేస్తున్న సభ్యులు

బేల: బేలలో ఆర్టీసీ బస్టాండ్‌కు అనుసంధానంగా ఉన్న సర్వే నంబరు. 42 లే అవుట్‌లో 20 ఫీట్ల రోడ్డును ప్లాట్లు చేసిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని యువజన సంఘాల ఐక్యవేదిక మండల అధ్యక్షుడు బర్కాడే రాము, ఉపాధ్యక్షుడు మాడవార్ హరీష్‌లు డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో సుమీర్ హైమద్‌కు ఫిర్యాదు చేశారు. అధికార పార్టీకి చెందిన నాయకులు 100 ఫీట్ల రోడ్డును ప్లాట్లు చేసి, సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. కబ్జాకు గురైన రోడ్డు, బస్టాండ్ స్థలాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు ఓం ప్రకాష్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న జెడ్పీ చైర్మన్ జనార్దన్

నార్నూర్: ఐకేపీలో పని చేస్తున్న ఎస్‌ఈఆర్పీలకు పే స్కేల్ అమలు చేస్తూ.. ప్రభుత్వ తీసుకున్న నిర్ణయంపై మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఐకేపీ సిబ్బందితో కలిసి జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ వారి సమస్యలను అర్థం చేసుకొని పే స్కేల్ ప్రకటించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి, మండల సమాఖ్య అధ్యక్షురాలు సత్య, కనక ప్రభాకర్, దావుల రమేష్ పాల్గొన్నారు.

బోథ్: సెర్ప్ ఉద్యోగులకు పేస్కేల్ అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో కిషన్‌తో పాటు ఏపీడీ రవీందర్, బోథ్ ఎంపీడీవో లక్ష్మణ్‌లను ఐకేపీ ఉద్యోగులు సన్మానించారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో జుగ్దేరావ్, సీసీలు విజయలక్ష్మి, పోసాని, సుభద్ర, లక్ష్మయ్య, గంగాధర్, మౌనిక, అశోక్, పోశెట్టి పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు

జైనథ్: మండలంలోని తరోడ గ్రామం సమీపంలో జాతీయ రహదారిపై వంతెనకు ఇరువైపులా పాయల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ శనివారం ప్రారంభించారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు కట్కం రాందాస్, ఇతర నాయకులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలోని నిరుద్యోగ యువకులకు మున్సిపల్ శాఖ మెప్మా సౌజన్యంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ప్లంబర్, జనరల్ ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నట్లు మెప్మా డీఎంసీ శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. ఈనెల 26నుంచి 29 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. శిక్షణ సమయంలో మధ్యాహ్నా భోజనం, యూనిఫాం, స్టేషనరీ, స్టడీ మెటీరియల్స్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్(ఎన్ఎస్‌డీసీ ఎన్ఏసీ) ద్వారా సర్టిఫికెట్ ఇస్తామన్నారు. ఏడో తరగతి చదివి, 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగి, విద్యార్హత సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్, 2 ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 91545 48063 సంప్రదించాలని కోరారు.

అన్నదాతకు అష్టకష్టాలు..



మార్కెట్‌యార్డు లేక చేనులోనే కుప్పగా పోసిన శనగ పంట

- మండలంలో మార్కెట్‌యార్డు కరువు
- దళారులకు అమ్ముకుంటున్న రైతులు
- మినీ మార్కెట్‌యార్డు ఏర్పాటు చేయాలని డిమాండ్

సిరికొండ: విత్తనం విత్తినప్పటి నుంచి పంట చేతికి వచ్చే వరకు రైతులు పడే కష్టాలు అన్నిఇన్ని కావు. చేతికి వచ్చిన పంట అమ్ముకునేందుకు ఇబ్బంది పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిరికొండను నూతనంగా మండలం ఏర్పాటు చేసి సంవత్సరాలు గడుస్తున్నా.. మార్కెట్ యార్డు, మినీ మార్కెట్‌యార్డు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. దీంతో అన్నదాతలకు తిప్పలు తప్పడం లేదు.

ప్రైవేట్ వ్యాపారుల చేతికి..

మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తుంటారు. కేవలం వర్షధారంపై ఆధారపడి పంటలు సాగు చేస్తారు., సిరికొండ, రాంపూర్, కొండపూర్ గ్రామాలకు చిక్‌మాన్ జలాశయం ఉండడంతో యాసంగిలో కూడా పంటలు కూడా పండిస్తారు. మండల వ్యాప్తంగా వానాకాలంలో 18 వేల ఎకరాల్లో పత్తి, సోయా, కందులు, జొన్న పంటలు సాగు చేస్తున్నారు. యాసంగిలో 5 వేల ఎకరాల్లో మొక్కజొన్న, జొన్న, వేరుశనగ, శనగ పంటలు పండిస్తారు. పంటను అమ్ముకోవడానికి సమీపంలో మార్కెట్‌యార్డు లేకపోవడంతో ఇతర మండలాలైన ఇచ్చోడ, ఇంద్రవెల్లికి వెళ్లాలి. రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో అష్టకష్టాలు పడి పంటను మార్కెట్‌కు తరలించాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళారులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నామని వాపోతున్నారు.

ఎమ్మెల్యే చొరవతో శనగలు కొనుగోళ్లు..

మండలంలోని రైతుల ఇబ్బందులు గుర్తించిన బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు చొరవతో ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ సహకారంతో నాబార్డు సంస్థ, మహిళ అభివృద్ధి సొసైటీ ఆధ్వర్యంలో సిరికొండ సిరి సంపద రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఏర్పాటు చేయించి సుమారుగా 3200 క్వింటాళ్ల శనగలు కొనుగోలు చేయించారు. దీంతో రైతులకు తమ పంటలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయించారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్తా



మండలం రైతులు తమ పంటలను అమ్ముకోవాలంటే తప్పకుండా ఇచ్చోడకు రావాలి. మండలంలో తప్పకుండా మార్కెట్ యార్డు అవసరం. ప్రభుత్వం మినీ మార్కెట్ యార్డులు ఏర్పాటు చేసే యోచనలో ఉంది. మండలానికి మార్కెట్ యార్డు కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా.

– జాదవ్ కైలాస్, మండల ఇన్‌చార్జి వ్యవసాయాధికారి

మార్కెట్‌యార్డు ఏర్పాటు చేయాలి



మండలం ఏర్పాటు చేసి సంవత్సరాలు గడుస్తున్నా మండలంలో మార్కెట్‌యార్డు ఏర్పాటు చేయకపోవడంతో పంటను అమ్ముకునేందుకు ఇబ్బంది పడుతున్నాం. వారం రోజులు ఇతర మండలంలోని మార్కెట్ యార్డులో ఉంచి పడిగాపులు కాస్తున్నాం. ప్రభుత్వం స్పందించి మార్కెట్ యార్డు మంజూరు చేయాలి.

– రుద్రారపు మల్లయ్య, సిరికొండ

ఘనంగా కలశ స్థాపన వేడుకలు



పల్లకి శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని కొత్తగా నిర్మించిన ఇంద్రాదేవి ఆలయంలో శనివారం కలశ స్థాపన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేఖానాయక్ ఇంద్రాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, పల్లకి శోభాయాత్రలో పాల్గొన్నారు. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు సాగాలన్నారు. ఆదివారం ఇంద్రాదేవి ఆలయంలో ప్రత్యేక పూజల మధ్య కలశం స్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ మహరాజ్ చహకటి సూర్యరావ్ తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జాదవ్ శ్రీరాంనాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె, కోరెంగా యేశ్వంత్‌రావ్, చహకటి నాగోరావ్, సోయం రాందాస్, గేడం భరత్ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

భక్తిమార్గంలో నడవాలి

ఆదిలాబాద్‌రూరల్: ప్రతిఒక్కరూ భక్తిమార్గంలో నడవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. మావల మండలంలోని దుర్గానగర్‌లో గల నవశక్తి దుర్గామాతా ఆలయంలో రెండో రోజు శతచండీ యాగం నిర్వహించారు. శనివారం ఎమ్మెల్యే జోగు రామన్న దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. లోక కల్యాణార్థం కోసం నిర్వహిస్తున్న మహాయాగంలో అందరూ భాగస్వామ్యులు కావాలని కోరారు.



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి



అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ సుజాత

తాంసి: చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత అన్నారు. శనివారం మండలంలోని కప్పర్లలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలలో భాగంగా పోషకాహారం, చిరుధాన్యాలపై గర్భిణులకు అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ సుజాత మాట్లాడుతూ.. పోషకాహారం తీసుకోవడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీ, సుమ, రాధిక మహిళలు పాల్గొన్నారు.

నేరడిగొండ: మండంలోని బొందిడి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం గ్రామస్తులకు పోషకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యకర్త అనసూయ బాయి పోషకాహార లోపాన్ని నిర్మూలించే దానిపై వివరించారు. కిషోర బాలికలు, బాలింతలు, గర్భిణీలకు అంగన్‌వాడీ ద్వారా పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



బొందిడిలో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

ఆదిలాబాద్‌అర్బన్: పోషకాహార లోపాలను అరికట్టేందుకు చిరుధాన్యాలు ఉపయోగపడతాయని స్త్రీశిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ గౌరీరాణి అన్నారు. శనివారం పట్టణంలోని విద్యానగర్-2 అంగన్‌వాడీ కేంద్రంలో పోషక వారోత్సవాలను నిర్వహించారు. గర్భిణులు ఆకుకూరలు, గుడ్లు, ఐరన్ సంబంధించిన ఆహార పదార్థాలను తినాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ లలిత, సుందరి, రాధిక, మనీషా, ధనలక్ష్మి, కళావతి, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

‘బీజేపీది కక్షసాధింపు రాజకీయం’



గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఉట్నూర్: కేంద్రంలోని బీజేపీది కక్షసాధింపు రాజకీయమని కాంగ్రెస్ జిల్లా నాయకులు పెందోర్ ప్రభాకర్, పుర్కబాపురావు అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంటరీ సభ్యత్వం రద్దు చేయడంపై శనివారం పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. సూరత్ కోర్టు రాహుల్ గాంధీకి విధించిన జైలు శిక్షపై హైకోర్టుకు వెళ్లేందుకు నెల రోజుల అవకాశం ఉన్నా.. బీజేపీ ప్రభుత్వం పార్లమెంటరీ సభ్యత్వం రద్దు చేయిందన్నారు. ఎన్ని వేధింపులకు గురి చేసినా.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరక సీతారాం, భీంరావ్, జంగు, అమృత్‌రావ్, భగవంత్‌రావ్, గురునాథ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

జైనథ్: మండలంలోని ఆనంద్‌పూర్ గ్రామానికి చెందిన నర్సింగ్ కుటుంబ సభ్యులను ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న పరామర్శించారు. శనివారం పోతన్న మృతి చెందగా.. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాయకులతో కలిసి ఆనంద్‌పూర్ చేరుకున్నారు. ఆయన వెంట తుమ్మల వెంకటరెడ్డి, సాయినాథ్, పోతరెడ్డి ఉన్నారు.

షెడ్డు నిర్మాణానికి విరాళం

తాంసి: మండలంలోని కప్పర్ల గ్రామంలోని హస్సేన్ హుస్సేన్ సవారి బంగ్లా వద్ద నిర్మిస్తున్న షెడ్డు నిర్మాణానికి గ్రామానికి చెందిన గంధ్రత్ అశోక్ రూ.1లక్ష విరాళం అందజేశారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. బుచ్చన్న, భగవాండ్లు, జీవన్, లస్మన్న పాల్గొన్నారు.

విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలు కాపాడాలి

ఆదిలాబాద్‌అర్బన్: విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎన్డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ సుజిత్ అన్నారు. శనివారం టీటీడీసీలో విపత్తు సమయంలో ఏవిధంగా వ్యవహరించాలో ఎన్‌సీసీ, ఆయా కళాశాల విద్యార్థులకు వివరించారు. గుండెపోటు వచ్చిన సమయంలో ఏ విధంగా స్పందించాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, ఎన్డీఆర్ఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, హెడ్ కానిస్టేబుల్ ఎంకే సింగ్, ఎన్‌సీసీ అధికారులు హవల్దార్ పుష్పేందర్, సుబేదర్, సురేందర్, విజయ్, నాయబ్ సుబేదర్, గిరిధర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం

తాంసి: క్రీడలతోనే స్నేహభావం పెంపొందుతుందని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ అన్నారు. శనివారం భీంపూర్ మండలంలోని గుంజాలలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ గ్రామాలకు చెందిన 50 జట్లు పాల్గొన్నాయి. శనివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో కోఠారి, బెల్సరీరాంపూర్ జట్లు పోటీ పడ్డాయి. ఇందులో కోఠారి జట్టు గెలుపొందింది. రూ.21వేల నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రామారావు, రాకేశ్, అశోక్, ఈశ్వర్, కిరణ్, సంబాజీ, అరుణ్ పాల్గొన్నారు.

పరిహారం అందించాలి

బోథ్: ఇటీవల కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ పరిశీలించారు. పార్డి(బి) గ్రామంలో సచిన్ అనే రైతు పొలంలో మొక్కజొన్న పంటను పరిశీలించారు. రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు సుభాష్ సూర్య, ప్రధాన కార్యదర్శి లాడేవార్ తుకారాం, మానాల శేఖర్ ఉన్నారు.



విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న సాకటి దశరథ్

పరామర్శ

బోథ్: మండలంలోని కౌఠ గ్రామానికి చెందిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్‌రెడ్డి తండ్రి గోవింద్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా.. బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి సాకటి దశరథ్ ఆయనను పరామర్శించారు. సొనాల గ్రామానికి చెందిన చంటి నర్సయ్య అనే వ్యక్తి మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని కూడా పరామర్శించారు.

శ్రీరామనవమి ఉత్సవ కమిటీ ఎన్నిక

బోథ్: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం పంచముఖి హనుమాన్ ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా పాలిక్ రమేష్, ప్రధాన కార్యదర్శిగా కట్ట భూమేష్, కోశాధికారిగా కట్కూరి సాయి, ఉపాధ్యక్షుడిగా కదం వినయ్, కార్యదర్శులుగా గంగాజి నిఖిల్ పటేల్, కలేరి శేఖర్, సభ్యులుగా వేముల కిష్టయ్య, బొడ్డు శ్రీనివాస్, మంచికుంట సంతోష్, లడే వార్ క్రాంతి, పుంద్రు రాకేష్ రెడ్డి, సాయి, పోశెట్టిలను ఎన్నుకున్నారు.



ఎన్నికైన కమిటీ సభ్యులు

సుందరీకరణపై ప్రత్యేక దృష్టి

- మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

కైలాస్‌నగర్: మౌలిక వసతుల కల్పనతో పాటు పట్టణ సుందరీకరణకు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వినాయక్ చౌక్, అంబేద్కర్ చౌక్, నేతాజీ చౌక్ సుందరీకరణ పనులను శనివారం డీఈ తిరుపతితో కలిసి పరిశీలించారు. అనంతరం తిర్పెల్లి రవీంద్రనగర్, కోలిపూర కాలనీల్లో చేపట్టిన సీసీరోడ్డు, డ్రెయినేజీ నిర్మాణ పనులు పరిశీలించారు. నాణ్యత లోపించకుండా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆయన వెంట కౌన్సిలర్ సాయి ప్రణయ్, ఎస్సై నరేందర్ పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న జోగు ప్రేమేందర్

సంక్షిప్త వార్తలు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నేరడిగొండ: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేశ్, సామాజిక కార్యకర్తలు కొటిక శ్రీనివాస్, సాబ్లే సంతోష్‌సింగ్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలతో పాటు లఖంపూర్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో ప్రకృతితో స్నేహం.. పక్షులకు సహాయం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన

నేరడిగొండ: నుజివీడ్ సీడ్ సంస్థ ప్రతినిధులు శనివారం మండలంలోని వాంకిడి గ్రామంలో మొక్కజొన్న పంటను పరిశీలించారు. అధిక దిగుబడులు సాధించిన రైతు నరేందర్ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ అడిగం రాజు, ముత్యాల శ్రీనివాస్, మహేందర్, యోగేష్, ఘన్‌శ్యాం, చంద్రకాంత్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన నాయకులు

కైలాస్‌నగర్: జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాహుల్ రాజ్‌ను ఆదివాసీ భారత్ మహాసభ (ఏబీఎం) నాయకులు కలిశారు. శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రావణ్‌కుమార్, తర్పే తులసి, శాంతాబాయి, తదితరులు పాల్గొన్నారు.

రూ.116లతో తలంబ్రాలు పొందవచ్చు

బోథ్: కేవలం రూ.116 చెల్లించి భద్రాచలం సీతారాముల కల్యాణ తంబ్రాలను ఆర్టీసీ కొరియర్ సర్వీస్ ద్వారా పొందవచ్చని బోథ్ ఆర్టీసీ కంట్రోలర్ గొల్లపెల్లి సాయన్న తెలిపారు. కేవలం 10 మందికి మాత్రమే సరిపడా బుకింగ్స్ ఉన్నాయన్నారు. వివరాలకు 94900 97563 సంప్రదించాలన్నారు.

విజయవంతం చేయండి

బోథ్: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నియోజవర్గంలో జరిగే ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బాపురావు అన్నారు. శనివారం మండలంలో ప్రారంభమైన ఆత్మీయ సమ్మేళనాలు ఏప్రిల్ 19 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు.

విద్యార్థులకు మొబైల్ ఫొటోగ్రఫీ పోటీలు

ఆదిలాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో శనివారం యువ ఉత్సవ్ పేరిట విద్యార్థులకు మొబైల్ ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు ప్రకృతి, చిత్తడి నేలలు, స్ట్రీట్ ఫొటోగ్రఫీలపై పోటీలు జరిగాయి. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా జిల్లా కేంద్రానికి చెందిన వేల్పుల సుధీర్, వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణలు వ్యవహరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జగ్రామ్ తెలిపారు.

సమాచారం

నేడు పర్ధాన్ సమాజ్ ఉద్యోగ, ఉపాధ్యాయ ఎన్నికలు

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా పర్ధాన్ సమాజ్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం ఎన్నికలను ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆదిలాబాద్ డివిజన్ గౌరవ అధ్యక్షుడు గంగారాం, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వామన్ రావ్, నైతం గణేశ్‌లు తెలిపారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని సంఘ భవనంలో మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని పిట్టల్‌వాడలో గల ఆదివాసీ భవనంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఎన్నికలకు హాజరు కావాలని కోరారు. నాయకులు వెట్టి చింతమణి, గేడం విఠల్, కుర్సేంగే ఉద్ధవ్, గీత, దామోదర్, కుమ్ర హన్మంతు, మడావి జయకర్, గేడం దిలీప్ పాల్గొన్నారు.

రేపు తైబజార్ వేలం

నేరడిగొండ: నేరడిగొండ తైబజార్ (వారసంత) వేలం పాటను సోమవారం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు గ్రామ పంచాయతీకి ఎలాంటి బకాయి ఉండరాదని, ముందుగా రూ.10వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మూడు చెక్కులు ఇవ్వాల్సి ఉంటుందన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



వార్షికోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

నేరడిగొండ: మండలంలోని కుమారి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ఓర్స రాజు యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గ్రామ పంచాయతీకి జిల్లాస్థాయిలో చైల్డ్ ఫ్రెండ్లీ అవార్డు దక్కడంతో సర్పంచ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శిని సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దయాకర్, పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేశ్, ప్రధానోపాధ్యాయులు సబీన, ఉపాధ్యాయులు శివలీల, కవిత, కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

తలమడుగు: మండలంలోని ఉమ్రీ బాలికల ఆశ్రమ పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. డీడీ దిలీప్ కుమార్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. గిరిజన పాఠశాలలో విద్య ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ఐటీడీఏ పీవో కృషి చేస్తున్నారని అన్నారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మిరాజేశ్వర్, హెచ్‌ఎం సరస్వతి, జగన్, సర్పంచ్ గోపాల్, రామారావు పటేల్, వనమల పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

నేరడిగొండ: విద్యార్థులు చక్కగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ముత్యాలిబాయి అమ్మనాయక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఆడె నూర్‌సింగ్ అన్నారు. శనివారం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, తేజాపూర్ గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.